ఢిల్లీ లీడర్ కావాలో.. లోకల్ లీడర్ కావాలో

ప్రజలే నిర్ణయించుకోవాలి

అనంతగిరి : ఖానాపురంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు మంగళహారతితో స్వాగతం పలుకుతున్న మహిళలు

- ఎన్నికలు వస్తేనే ఉత్తమ్ దంపతులకు ప్రజలు గుర్తొస్తారు
- బీఆర్ఎస్‌తోనే కోదాడ నియోజకవర్గ అభివృద్ధి
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- అనంతగిరి మండలంలో ఘనంగా ఎన్నికల ప్రచారం

అనంతగిరి, నవంబర్ 7 : ఢిల్లీ లీడర్ కావాలో.. లోకల్ లీడర్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ సూచించారు. మంగళవారం ఆయన మండలంలోని ఖానాపురం, వెంకట్రామాపురం, పాత తండా, కొత్త గోల్‌తండా, అమీనాబాద్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపిన బీఆర్ఎస్‌దేనని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమ పథకాలను ఆపాలంటున్న కాంగ్రెస్‌కు మద్దతిస్తే మన బతుకులు ఆగమైపోతాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. గత ప్రభుత్వాలు ప్రజలను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయని విమర్శించారు. తాను ఇంట్లో కుటుంబ సభ్యుడిలా ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకున్నానని తెలిపారు. కరోనా కాలంలో నియోజకవర్గ ప్రజలకు మరింత దగ్గరగా ఉండి వారిని ఆదుకున్నానన్నారు. అనంతగిరి మండలం ఏర్పడ్డాక కోట్ల రూపాయలతో ఆర్‌అండ్‌బీ రోడ్లు, గ్రామాల్లో సీసీ రోడ్లు, పల్లెల్లో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. గ్రామాలకు దళితబంధు యూనిట్లు, గృహలక్ష్మి పథకాలను అందిస్తామని తెలిపారు. వెంకట్రామపురం గ్రామంలో డంపింగ్ యార్డు సమస్యకు నివారణ చర్యలు చేపట్టామని, త్వరలోనే ఇక్కడి నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తామని తెలిపారు. మండలంలో రెండు గ్రామాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు పాలనా పగ్గాలు అప్పగించామన్నారు. పాలేరు పరివాహక ప్రాంతాల్లో కోట్ల రూపాయలతో చెక్‌డ్యామ్‌లు నిర్మించి రైతులకు సాగు నీరు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ఖానాపురం ఎంపీటీసీ గింజుపల్లి రమేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు, ఖానాపురం, కొత్త గోల్‌తండ, వసంతాపురం, వాయిలసింగారం సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాస్‌రావు, అజ్మీరా బుజ్జి, బీఆర్ఎస్ నాయకులు సోమపంగు నాగేశ్వర్‌రావు, కొత్తా నారాయణరెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వర్‌రావు, హనుమంతు వెంకటేశ్వర్లు, రామినేని పూర్ణ, వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

మల్లయ్యకే ప్రజల మద్దతు

బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి

నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి కోరారు. ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు మద్దతుగా అనంతగిరి మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని పార్టీలు మారే వారు గుర్తుంచుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం

అనంతగిరి మండలంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మంగళవారం చేపట్టిన ప్రచారానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. యువకులు బైక్ ర్యాలీలు తీశారు. మహిళలు మంగళహారతులు, పూలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. పలు చోట్ల మహిళలతో కలిసి ఎమ్మెల్యే కోలాటం ఆడారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ, నవంబర్ 7 : సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని నాయీ బ్రాహ్మణ సంఘం భవనంలో మంగళవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయీ బ్రాహ్మణుల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్ పాటు ఆధునిక దోబీఘాట్లు, బీసీ రుణాలు, ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందించి వారి సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కేవలం ఎన్నికల కోసం వచ్చే ఇతర పార్టీ నాయకుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకొచ్చి సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని తెలిపారు. కోదాడలో ఎవరిన్ని కుట్రలు పన్నినా ప్రజల ఆశీర్వాదంతో తాను భారీ మెజార్టీతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వంద కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. అనంతరం నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆలేటి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోదాడ యూనియన్ అధ్యక్షుడు శ్రీరాములు, నగేశ్, అక్కినపల్లి శ్రీనివాస్, ఆలేటి గోపి, మర్కాపురం శంకర్, సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి పాలనకు పట్టం కట్టాలి

నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

కోదాడ : తమ్మర ప్రచారంలో చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ కోడలు నవత

కోదాడటౌన్, నవంబర్ 7 : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని పలువురు కౌన్సిలర్లు పేర్కొన్నారు. మంగళవారం వారు పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఇర్ల రోజారమణి, మౌలానా, కోట మధు, నాయకులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్ : ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు మరోమారు ఆశీర్వదించాలని కోదాడ సహకార సంఘం చైర్మన్ ఆవుల రామారావు కోరారు. మంగళవారం ఆయన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ కుమార్తె కావ్యతో కలిసి పట్టణంలోని ఆయా వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షుడు కుక్కడపు బాబు, గడియారం శ్రీను, మల్లికార్జున్, సుంకర అభిదర్‌నాయుడు పాల్గొన్నారు.

మునగాల : వచ్చే ఎన్నికలో బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షుడు పాషా కోరారు. మండలంలోని ఆకుపాములలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి రాంరెడ్డి, షేక్ దస్తగిరి, రషీద్, వీరు, బెల్లంకొండ ఉపేందర్, గడ్డం లక్ష్మీనారాయణ, కిట్టు, సాయి, ఉపేందర్ పాల్గొన్నారు.

నడిగూడెం : ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో చంద్రయ్య, అనంతుల మహేశ్ పాల్గొన్నారు.

చిలుకూరు : మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారం మంగళవారం ముమ్మరంగా సాగింది. బొల్లం మల్లయ్యయాదవ్ గెలుపును కాంక్షిస్తూ చిలుకూరులో ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కొండా సైదయ్య, నాయకులు దొడ్డా సురేశ్, బట్టు శివాజీనాయక్, జనార్దన్, రమణానాగయ్య పాల్గొన్నారు.

మునగాల : ఆకుపాములలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ నియోజవర్గ అధ్యక్షుడు పాష

చిలుకూరులో గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట టౌన్ : 14వ వార్డు ప్రచారంలో పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

సీఎం కేసీఆర్ పాలనలో నిరంతర అభివృద్ధి

మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత

సూర్యాపేట టౌన్, నవంబర్ 7 : ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి నాయకత్వంలో నిరంతర అభివృద్ధితో కొనసాగుతున్న ప్రశాంత పాలనకే పట్టం కట్టాలని మంత్రి సతీమణి సునీత కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని 46వ వార్డులో గల విద్యానగర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గుండపునేని కిరణ్, జాకీర్, సల్మా మస్తాన్, సారంగుల కరుణశ్రీ, ప్రభాకర్, నరేందర్, చనగాని అంజమ్మ, సారగండ్ల మాణిక్యమ్మ, వాంకుడోతు పద్మ పాల్గొన్నారు.

సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని ప్రారంభించి సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సోషల్ మీడియా ప్రచారంపై నిఘా

కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, నవంబర్ 7 : సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు, వార్తలపై నిఘా ఉంటుందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావ్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో సోషల్ మీడియా ట్రాకింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, యూట్యూబ్, ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎక్కువగా వస్తున్నందున ఎన్నికల కమిషన్ ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనుమతులు తీసుకున్న తర్వాతే సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవాలన్నారు. అనంతరం ఎన్నికలకు సంబంధించిన కార్యాలయాలను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ సురేశ్, సీపీఓ వెంకటేశ్వర్లు, డీపీఆర్‌ఓ రమేశ్‌కుమార్, ఏఓ సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి

కోటపహాడ్ సర్పంచ్ శేఖర్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని సర్పంచ్ శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కోటపహాడ్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ మంత్రి జగదీశ్‌రెడ్డి గ్రామంలో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వీరారెడ్డి, వి.నాగయ్య, సోమిరెడ్డి, భీమనబోయిన ఉప్పలయ్య, శ్రీశైలం, రేఖ సైదులు, కోతి మల్లయ్య, జాల శ్రీను పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చీరెల పంపిణీ

చీరెలు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, నవంబర్ 7 : ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అందించిన చీరెలను లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు, ఆర్పీలకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు వారి సేవలను గుర్తించి పెద్ద మనసుతో రావులపల్లి ప్రసాద్ చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బట్టు మధు, కొణతం సీతారాంరెడ్డి, సుంకరి క్రాంతికుమార్, రంగారెడ్డి, సత్యనారాయణ, యూసుఫ్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.